PRGI NO: TGTEL/25/A2356


# మేకార్తి దినపత్రిక

సోమవారం 13-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :40 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## భాజపా, జేడీయూకు చెరో 101 స్థానాలు..

## ఎన్డీయే సీట్ల సర్దుబాటు ఖరారు!



ఇంటర్నెట్ డెస్క్: బిహార్ ఎన్నికల నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఖరారైంది. భాజపా, జేడీయూలు చెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్) 29 స్థానాల్లో బరిలో దిగనుంది. కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం)కు, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుశ్వాహా సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌మోర్చా (ఆర్ఎల్ఎం)కు ఆరు చొప్పున సీట్లు కేటాయించారు. కూటమి పక్షాలు ఈ సర్దుబాటును స్వాగతించాయని కేంద్రమంత్రి, భాజపా సీనియర్ నేత ధర్మేంద్ర ప్రధాన్ ట్వీట్ చేశారు. బిహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

## తొక్కిసలాట ఘటనకు సెంథిల్

## బాలాజీనే కారణం: నైనార్ నాగేంద్రన్




కరూర్: టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ర్యాలీలో తొక్కిసలాట ఘటనపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రమాదానికి డీఎంకే పార్టీ మాజీ నేత సెంథిల్ బాలాజీ నే కారణమని ఆరోపించారు. పథకం ప్రకారం ఆయన ఆ ప్రాంతంలో తొక్కిసలాట జరిగేలా చేశారని..అందువల్లే 41మంది ప్రాణాలు కోల్పోయారన్నారు.
2026 ఏప్రిల్ 20 తర్వాత తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని.. జనవరి 10 తర్వాత ఈ కూటమి ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటారని నాగేంద్రన్ పేర్కొన్నారు. డీఎంకే కూటమిలోని రెండు వర్గాలకు మధ్య విభేదాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ వాటితో కలిసి పోటీ చేస్తుందా లేదా అనే విషయంపై స్పష్టత లేదన్నారు. డీఎంకే అధికారం చేపట్టి నాలుగేళ్లైనా రాష్ట్ర అభివృద్ధి కోసం ఏమీ చేయని ముఖ్యమంత్రి స్టాలిన్ తన కొడుకును మాత్రం ఉప ముఖ్యమంత్రిని చేశారన్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీటన్నిటికి ఆయన జవాబు చెప్పాల్సి ఉంటుందన్నారు.

## సైనిక్ స్కూళ్లలో మీ పిల్లల్ని చేర్పిస్తారా?

దేశ రక్షణ రంగంలో పనిచేయాలని చిన్నప్పట్నుంచే కలలుగనే విద్యార్థులకు ఇదో గొప్ప సువర్ణావకాశం. త్రివిధ దళాలకు అవసరమైన అధికారులను పాఠశాల విద్య నుంచే సిద్ధం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైనిక పాఠశాలల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ ఈ ఏడాది ముందుగానే వచ్చేసింది.




## కులం ఆధారంగా నాపై కుట్రలు చేస్తున్నారు: మంత్రి వివేక్



హైదరాబాద్: సామాజిక మాధ్యమాల్లో టార్గెట్ చేసి.. కులం ఆధారంగా తనపై కుట్రలు, విమర్శలు చేస్తున్నారని మంత్రి వివేక్ ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లో జరిగిన మాలల ఐక్య సదస్సులో మాట్లాడిన ఆయన.. అడ్లూరి లక్ష్మణ్‌ను రెచ్చగొట్టి తనపై విమర్శలు చేయించారన్నారు. "జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలిస్తే తనకు మంచి పేరు వస్తుందని కుట్ర చేస్తున్నారు. లక్ష్మణ్ నాపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఆయన వచ్చినప్పుడు నేను వెళ్లిపోతున్నాననేది అబద్ధం. లక్ష్మణ్‌ను రాజకీయంగా ప్రోత్సహించింది మా నాన్న వెంకటస్వామి. ఈ విషయాన్ని ఆయన మర్చిపోయారు. నాకు మంత్రి పదవిపై వ్యామోహం లేదు" అని అన్నారు.

## ఎస్సారెస్పీ-2కి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు: రేవంత్‌రెడ్డి

**నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే దామన్న (రాంరెడ్డి దామోదర్ రెడ్డి) వల్లే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.**
**ఎస్సారెస్పీ-2 కి ఆర్‌డీఆర్ (మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి) అని నామకరణం చేస్తామని ప్రకటించారు. నామకరణానికి సంబంధించిన జీవోను 24 గంటల్లోగా తెస్తామని తెలిపారు. తుంగతుర్తిలో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.**
**నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టడంలో దామన్న కృషి చేశారని పేర్కొన్నారు.**



తుంగతుర్తి: నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే దామన్న వల్లే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్సారెస్పీ-2కి ఆర్‌డీఆర్ (మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి) అని నామకరణం చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవో తెస్తామన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.
"నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని దామన్న నిలబెట్టారు. ఆనాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎస్సారెస్పీ ప్రాజెక్టును తీసుకొచ్చారు. తుంగతుర్తి ప్రజల కోసం దామన్న పనిచేశారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ అధిష్ఠానం అండగా ఉంటుందని సోనియా గాంధీ చెప్పారు. ఆయన కుటుంబానికి రాజకీయంగా అవకాశం ఇస్తాం. దామన్న మృతి పట్ల సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సంతాపం తెలిపారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



## తెలంగాణ బీసీ జేఏసీ ఏర్పాటు.. ఛైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్: తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాష్ట్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో 'తెలంగాణ బీసీ జేఏసీ' ఏర్పాటు చేశారు.

## చీరాల వాడరేవు తీరంలో విషాదం.. సముద్రంలో ఐదుగురు గల్లంతు

బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు తీరంలో విషాదం నెలకొంది. సముద్రంలో స్నానానికి దిగిన ఐదుగురు అలల తాకిడికి గల్లంతయ్యారు.

## హైకోర్టులో వాదనలు వినిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: కిషన్‌రెడ్డి



**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ విమర్శ: బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు వినిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కిషన్‌రెడ్డి విమర్శించారు.**
**రిజర్వేషన్ల పరిమితి (50% క్యాప్): సుప్రీంకోర్టులో రిజర్వేషన్లకు 50శాతం పరిమితి (క్యాప్) పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అని పేర్కొన్నారు.**

## రెండేళ్లవుతున్నా..

## ఇంకా కేసీఆర్‌నే నిందిస్తున్నారు: కేటీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించాలని పార్టీ శ్రేణులను భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా కాంగ్రెస్ నేతలు ప్రతిదానికీ ఇంకా కేసీఆర్‌నే నిందిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డిని అడిగితే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు.



## సినీ నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై 'మా' అధ్యక్షుడికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు




హైదరాబాద్: సినీ నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై 'మా' అధ్యక్షుడు మంచు విష్ణుకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేశారు. గాంధీజీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాంత్ అయ్యంగార్ 'మా' సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. పబ్లిసిటీ కోసమే చరిత్రను ఆయన వక్రీకరించారని విమర్శించారు. గాంధీ సిద్ధాంతాన్ని నమ్మే వారి మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. నటుడిపై 'మా' కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సినీ పెద్దలు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించాలన్నారు.

## కుమారుడు చూస్తుండగానే.. భర్తను హత్య చేసిన భార్య



## నా శాఖలో పొంగులేటి పెత్తనం.. మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు



## మెరిసిన స్మృతి మంధాన, ప్రతీక రావల్.. ఆస్ట్రేలియా టార్గెట్ 331



# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

- అందరి సలహాలు, సూచనల మేరకు గుడి అభివృద్ధి, విస్తరణ పనులు చేయిస్తాం
- రాజన్న ఆలయ మూసివేత ఉండదు.. స్వామివారికి నిత్య పూజలు కొనసాగుతాయి
- రాజన్నకు మొక్కులు, ఇతర పూజలకు భీమేశ్వరాలయంలో అన్ని ఏర్పాట్లు
- ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరూ సహకరించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ వేములవాడ



భక్తుల విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై ఆలయ ఆవరణలోని చైర్మెన్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ విప్ ఆదివారం మాట్లాడారు. శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి, వాస్తు, పండితులు, అర్చకులు పట్టణ ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు మొదలు అయ్యాయని వివరించారు. రూ. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులు ఇటీవల ప్రారంభించామని వివరించారు. రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి కల్పించాలని ఉద్దేశంతో ఆలయ అభివృద్ధి, విస్తరణ నేపథ్యంలో భీమేశ్వరాలయంలో మొక్కులు, ఇతర పూజలు చేసుకునేందుకు రూ. 3. కోట్ల 48 లక్షలతో ఏర్పాట్లు చేశామని తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు యధావిధిగా అన్ని పూజలు, అభిషేకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాజన్న ఆలయంలో భారీ యంత్రాలతో పనులు జరిగే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. భక్తుల భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ అనేది భక్తుల ఎజెండా అని పేర్కొన్నారు. భక్తుల కోసం ఎవరు ఎలాంటి సూచనలు చేసిన తప్పకుండా గౌరవిస్తామని స్పష్టం చేశారు. అందరి సలహాలు సూచనల మేరకు పనులు చేపడుతామని విప్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చేయిస్తున్న పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు...సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కూలి పని ఇప్పిస్తానని చెప్పి తీసుకెళ్లి మహిళపై అత్యాచారానికి పాల్పడిన దుండగులు

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 12
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి, అత్యాచారం అనంతరం వివస్త్రను చేసి స్తంభానికి కట్టేసి పారిపోయిన కిరాతకులు రాత్రంతా స్తంభానికి విగతజీవిగా బందిపబడిఉన్న మహిళ.. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి మెదక్ జిల్లా జానకంపల్లి పంచాయతీ సమీపంలోని ఒక తండా నుండి కూలీ పని కోసం మెదక్ జిల్లా కేంద్రానికి వచ్చిన మహిళ కూలీ పని ఉందని నమ్మించి, కోల్చారం మండలం అప్పాజిపల్లి శివారులోని ఏడుపాయల రోడ్డు వద్ద ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లిన దుండగులు ఆమెపై అత్యాచారం చేసి, విచక్షణారహితంగా కొట్టి, వివస్త్రను చేసి స్తంభానికి కట్టేసి వెళ్లిపోయిన నిందితులు రాత్రంతా నగ్నంగా స్తంభానికి కట్టి ఉన్న మహిళను గుర్తించి, పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళను మెదక్ ఆసుపత్రికి తరలించగా, హైదరాబాద్ ఎంజీఎంకు తరలించాలని సూచించిన వైద్యులు. ఎంజీఎంకు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయిన బాధితురాలు. మహిళ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# కొనసాగిన సంఘటన్ సృజన్ అభియాన్

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 12
జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

డిసిసి అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం చేపట్టిన "సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లాలో రెండో రోజు కొనసాగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు నియోజకవర్గ సమావేశాలు (స్టేషన్ ఘనపూర్ మరియు పాలకుర్తి) విజయవంతంగా ముగిశాయి. ముందుగా ఉదయం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మీడియా సమక్షంలో డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు ఫారమ్‌ను విడుదల చేశారు. మధ్యాహ్నం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కూడా కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా అబ్జర్వర్లు స్థానిక నాయకులతో ముఖాముఖిగా చర్చించి, డీసీసీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థుల అభిప్రాయాలు, సూచనలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్ మరియు షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి,



యశస్విని రెడ్డి , జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , టీపీసీసీ ప్రతినిధులు ఎం.డి. అవేజ్, శ్రీకాంత్ యాదవ్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, జిల్లా స్థాయి నాయకులు భారీగా పాల్గొన్నారు.

# క్లినిక్ ప్రారంభించిన జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 12
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



హన్మకొండలోని కొత్త బస్టాండ్ రోడ్, హనుమాన్ టెంపుల్ ప్రాంతంలో "తేజ రెడ్డీస్ డెర్మటాలజీ కాస్మటాలజీ" క్లినిక్ ప్రారంభం జరిగింది. ఈ క్లినిక్‌ను జనగామ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యరంగంలో యువ వైద్యులు సేవలు అందించడం సమాజానికి ఎంతో అవసరం అని, డాక్టర్. సాయి తేజ రెడ్డి ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు మేలు చేసేలా ఈ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. డాక్టర్ సాయి తేజ రెడ్డి , జనగామ పల్లా రాజేశ్వర్ రెడ్డి సోదరి పల్లా సుజనా మరియు రమణ రెడ్డి కుమారుడు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు వైద్య రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

# కొడకండ్ల మండలంలో బీఆర్ఎస్ కు భారీ దెబ్బ 10 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక..

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 12
జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

కొడకండ్ల మండలంలో కడగుట్టతండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 10 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా హాజరై కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే మా పార్టీ లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షంలో పని చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకువస్తున్నాం. ఈ అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారు. అని తెలిపారు..కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటురాలు తెలిపారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపుతున్న అనురాగం మాకు చాలా నచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ మాపై ఏ శ్రద్ధ చూపలేదు. అందుకే మేము బీఆర్ఎస్‌ను విడిచి, కాంగ్రెస్ పార్టీలో చేరి అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించుకున్నాం. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల అధ్యక్షులు,ధరావత్ సురేష్ నాయక్ మండల ముఖ్య నాయకులుకీసర సునీల్ రెడ్డి డైరెక్టర్ దేశ గాని నాగరాజు,బిక్షపతి,పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న గుడి పునర్నిర్మానము లో భాగంగా

మేకర్తి దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్ ప్రతినిధి



భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి ఏదునూరి గోపికృష్ణ అధ్యక్షతన వేములవాడ రాజన్న గుడి మూసివేసి బిమేశ్వరా ఆలయానికి మల్లింపు చేశారు రాజన్న మొక్కులు రాజన్నకే చెల్లించాలి గాని భీమన్నకు ఎలా చెల్లిస్తారు రాజరాజేశ్వర స్వామి దర్శనాన్ని ప్రజలకు దూరం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాజన్న దర్శనాలు బందు చేస్తే హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి, అలాగే ఆగమనశాస్త్ర ప్రకారం హిందూదేవాలయంలలో గోరిలు ఉండటం కూడా అపవిత్రం. అందుకే వేములవాడ దేవస్థానం లోపల ఉన్న దర్గాని వెంటనే తొలగించి హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని కాపాడాలని లేని పక్షంలో హిందువులందరితో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి, కోలా కృష్ణ, సీనియర్ నాయకులు చిట్టినేని శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు తిరుపతి, చికోటి మహేష్,కమిటీకారి పద్మ,హరీష్,కనుకయ్య,పిరాళ్ల విజయ్,చందు,నిమ్మల శ్రీనివాస్,దేవానందం,బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్



ముస్తాబాద్ మండల కేంద్రంలో ముస్తాబాద్, మొరాయిపల్లె, చిప్పలపెల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ముస్తాబాద్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి మరియు పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మరియు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గార్లు వడ్ల కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు వరి కోతలు పూర్తిస్థాయిలో మొదలుకాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు రైతులారా దళారుల ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వడ్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది మద్దతు ధర చెల్లిస్తుంది ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంబులెన్స్ రాక ఆటోలోనే గర్భిణీ ప్రసవం

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 12 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నెల్లుట్లలో జరిగిన ఘటన కనకలక్ష్మి అనే మహిళకు పురిటినొప్పులు రావడంతో అంబులెన్స్‌కి ఫోన్ ఆలస్యం కావడంతో.. ఆమెని ఆటోలో ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు యత్నం. నెల్లుట్ల వద్ద నొప్పులు తీవ్రం.. ఆశా వర్కర్లకి ఆటోడ్రైవర్ ఫోన్‌లో సమాచారం. ఆటో ఆపేసి.. గర్భిణికి పురుడుపోసిన ఆశా వర్కర్లు అరుణ, పుష్ప, ఉమ. మగబిడ్డకు జన్మనిచ్చిన కనకలక్ష్మి.. అనంతరం తల్లి, కొడుకు ఆస్పత్రికి తరలించారు.

# ముస్తాబాద్ మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అలయ్ బలయ ఆత్మీయ సమ్మేళన



మేకార్తి దినపత్రిక

కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం బీసీలలో ఐక్యమత్యం పెంపొందించడానికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు.. బీసీలు రాజకీయ రంగాల్లో , విద్య వ్యాపార రంగాల్లో రాణించాలని తెలిపినారు ఈ సందర్భంగా వచ్చిన అతిథులకు శాలువలు మేమంటులతో సత్కరించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఇడుగురాళ్ల సురేష్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల పరిసరాలు బీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలమల లక్ష్మణ్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు కొండ యాదగిరి గౌడ్ మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ గౌడ్ గజ్జల రాజు బీసీటీఏ లక్ష్మీనారాయణ బండారి మల్లేశం, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రావణ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాకాల శ్రీకాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే సత్తయ్య గౌడ్ రామ్ గోపాల్, చెవుల మల్లేశం కృష్ణ హరి తుమ్మ రాజేందర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలి.

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి.

మేకార్తి దినపత్రిక
ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబుదారీ తనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు ( ఆర్టిఐ ) 2005 చట్టం వచ్చి 20 సంవత్సరాలు గడుస్తున్న సందర్బంగా డిబిఎఫ్ ఆధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం వద్ద అదివారం నాడు సమాచార హక్కు చట్టం 20 వ వార్సికోత్సవాన్ని నిర్వహించవడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా ఏగొండ స్వామి, బ్యాగరి వేణు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహించిన సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగం గా డిబిఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలలు నిర్వహించరన్నారు.ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని... అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు కొంతమెరకు లభించిందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార




అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టం లో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే... ప్రతీ దరఖాస్తు కి సమాధానాన్ని ఇవ్వడం సులభమన్నారు.ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. చట్టం పైన అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా సూచి నిర్లక్ష్యం,వివక్షత వహిస్తున్న అధికారులపై చర్య తిసుకుంటే చట్టం పకడ్బందిగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ దళిత నాయకులు స్వామి,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,మాజీ దళిత ఉపసర్పంచ్ రాజ్ కుమార్,మండల అధ్యక్షులు చంద్రం,లక్ష్మయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో సబ్ నేషనల్ పల్స్ పోలియో ప్రోగ్రామ్ ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మేకార్తి దినపత్రిక
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వైద్య అండ్ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "సబ్ నేషనల్ పల్స్ పోలియో ప్రోగ్రాం"ను లాంచనంగా ప్రారంభించారు. ఆదివారం ఉప్పల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని ప్రజలను కోరారు. జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి మల్లాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం వివిధ పోలియో బూత్‌లను సందర్శించి పర్యవేక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మొదలైన వారు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డా. ఉమా గౌరి మాట్లాడుతూ.. జిల్లాలో 5,24,973 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలకు





పోలియో చుక్కలు వేయవలసి ఉందని, ఇందుకోసం 1125 బూతులు, 31 మొబైల్ టీమ్స్, 31 ట్రాన్సిట్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా, మైగ్రెంట్ జనాభాకు చెందిన పిల్లలు, హై రిస్క్ ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు అందించేందుకు వైద్య అధికారులు, సిబ్బంది మొబైల్ టీమ్స్ ద్వారా వెళ్లేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రేపటి నుండి అనగా అక్టోబర్ 13 నుండి 15 వరకు మూడు రోజులపాటు సిబ్బంది గృహ గృహాలకూ వెళ్లి, ఈరోజు పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం ముగిసే నాటికి 100% పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, జిల్లాలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, ప్రోగ్రాం అధికారులు, జిల్లా ఇమ్యూనైజేషన్ టీమ్, వైద్యాధికారులు, పిహెచ్‌సి సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ విద్యార్థులు, పారామెడికల్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# పల్స్ పోలియో చుక్కల కార్యక్రమములో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

మేకార్తి దినపత్రిక
పిల్లలకు పోలియో సోకకుండా వారి నిండు జీవితానికి రక్షణగా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు లింగంపల్లి విలేజ్ బస్తీ దావఖానాలో స్థానికంగా నివసిస్తున్న పేద ప్రజల పిల్లలకు డిఎం హెచ్ఓ డాక్టర్ లలితా దేవి తో కలిసి పోలియో టీకాను వేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా నూతనంగా రంగారెడ్డి జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన లలితాదేవి ని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ చుక్కలు వేయించేల చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ మొహమ్మద్ ఆవేజ్, హీన, డాక్టర్ సమీన, డాక్టర్ జ్యోత్స్న, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఎస్ఎల్విడిసి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్,



బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సైదులు యాదవ్, మహేష్, సాయి, రాకేష్, శరణ్, ముంతాజ్ బేగం, సరోజిని శ్యామల హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే నిరసన ప్రదర్శన విజయవంతం చేయండి



- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ

సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన ప్రదర్శన, ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ కుమార్ మాదిగ పిలుపు ఇచ్చారు. దళితుడైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడిని ఖండిస్తూ జరిగే నిరసన ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం సిజే గారు ఒంటరి వాడు కాదని అతని వెనుక దళితులు బలంగా ఉన్నారని సంకేతం ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. ధర్మం ముసుగులో ఆధర్మవాదులు చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక శక్తుల దాడులను తిప్పి కొడదాం. మన ఆత్మగౌరవం అస్తిత్వానికి ఏ రూపంలో ప్రమాదం వచ్చిన దాన్ని ఎదుర్కొనే శక్తి మనకు ఉన్నదన్న విషయం రాజ్యాంగ చట్ట వ్యతిరేక శక్తుల దాడులను తిప్పి కొడదాం మన ఆత్మగౌరవం అస్తిత్వానికి ఏ రూపం గా ప్రమాదం వచ్చిన దానిని ఎదుర్కొనే శక్తి మనకున్నదని విషయం రాజ్యాంగ వ్యతిరేక శక్తులకు తెలియజేయాలి నేడు జరుగు కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగు నిరసన ధర్నా విజయవంతం చేయాలనీ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# స్కేటింగ్ క్రీడా పోటీలో విజయం సాధించిన కూకట్పల్లి స్టూడెంట్స్

మేకార్తి దినపత్రిక



తెలంగాణ రోల్లర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించిన స్కేటింగ్ క్రీడా పోటీలో కూకట్పల్లి కి చెందిన బతుకమ్మ కుంట స్కేటింగ్ రింక్ కోచ్ బాషా కి చెందిన మాహబూబ్నగర్ స్టూడెంట్స్ విజయం సాధించారు. ఇందులో 18 మంది స్టేట్ లెవెల్ మరియు 5 మంది నేషనల్ లెవెల్ కి సెలెక్ట్ కావడం జరిగింది. స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో బహుమతి సాధించిన వారిలో దేవాన్ష్ 1 గోల్డ్ 1 సిల్వర్, బ్రాహ్మిని 3సిల్వర్, అనిరుద్ 1 గోల్డ్ 1 సిల్వర్, సంన్విత 2 గోల్డ్ 1 సిల్వర్, ఇషిత 2 బ్రోంజ్ 1 సిల్వర్ తనిషి 1సిల్వర్ ఉన్నారు. కోచ్ బాషా మాట్లాడుతూ ప్రతి సారి 8 సంవత్రాలలోపు 8 నుండి 10 మంది బతుకమ్మకుంట స్కేటింగ్ రింక్ నుంచి నేషనల్ కి సెలెక్ట్ కావడం ఆనందం వ్యక్త పరిచారు.

# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల
- కళాశాల ప్రిన్సిపల్ - జి. సునీత

మేకార్తి దినపత్రిక




ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపల్ జి. సునీత ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని తెలిపారు. బాలికల విద్య, వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం వెనుక ఉద్దేశం, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్పూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# రాందేవ్ రావు హాస్పిటల్ లో పల్స్ పోలియో చుక్కలు వేసిన బండి రమేష్

మేకార్తి దినపత్రిక



తెలంగాణలో పోలియో తిరిగి రాకుండా చూసేందుకు అక్టోబర్ 12న హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ సహా ఆరు జిల్లాల్లో ప్రత్యేక పల్స్ పోలియో టీకా కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి లోని రాందేవ్ రావు హాస్పిటల్ ఏర్పాటు చేసిన శిబిరంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో కేసులు నమోదవుతున్న పొరుగు దేశాల నుంచి రాకపోకలు ఉన్నందున.. ఐదేళ్ల లోపు ఉన్న దాదాపు 17.5 లక్షల మంది పిల్లలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డాక్టర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడాలంటూ హైడ్రాకు ఫిర్యాదు

-ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక



ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని 199/1, 376 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాల విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. లావణ్య పట్టా పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆమె తెలిపారు. జమ్మిగడ్డ మారుతి నగర్ లో ఎకరంన్నర ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఇందులో ఇప్పటికే కొన్ని డూప్లెక్స్ ఇండ్లు నిర్మిస్తున్నారని, ప్రస్తుతం కేవలం 12 గుంటల భూమి మాత్రమే మిగిలి ఉందన్నారు. ఈ విషయమై కాప్రా తహసిల్దార్ సుచరిత కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ స్థలంలో అక్రమార్కులు యదేచ్చగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని ఆమె అన్నారు. ఈ విషయంలో తగిన విచారణ జరిపి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని ఆమె కోరారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

- బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల్లో ఓడించండి
- బీసీ నాయకుడు గాదెగోని వెంకటేష్ గౌడ్



మేకార్తి దినపత్రిక
బీసీలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని జీవో నెంబర్ 9 సాధ్యం కాదని తెలిసిన జీవోను తీసుకువచ్చి 42 % ఇచ్చినట్లు బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ చూపుతుందని ఇది ముమ్మాటికీ బీసీలను మోసం చేయడమేనని బీసీ నాయకుడు గాదెగోని వెంకటేష్ గౌడ్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండకూడదని సుప్రీంకోర్టు సూచనలను సైతం లెక్కచేయకుండా అడ్డదారిన జీవో నెంబర్ 9 ని తీసుకువచ్చింది. రాజ్యాంగానికి విరుద్ధంగా తీసుకువచ్చిన జీవో చెల్లదని తెలిసినా కూడా బీసీలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకోవటం కోసమే అడ్డదారిన ప్రభుత్వం పోతుందని, గవర్నర్ వద్ద బీసీ బిల్ పెండింగ్లో ఉన్నప్పుడు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన జీవోను ప్రభుత్వం ఎలా తీసుకువస్తుందని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ తీసుకువచ్చినంక స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# వివాహిత అదృశ్యంపై కేసు నమోదు



- ఎస్ఐ. మధుప్రసాద్

మేకార్తి దినపత్రిక
మండల పరిదిలోని ముత్యాలంపాడు గ్రామానికి చెందిన పొడియం కాంచన (35) సెప్టెంబర్ 16వ తేదిన ఉదయం 9 గంటల సమయంలో వైద్యశాలకు వెళ్ళి వస్తానని ఇంట్లో చెప్పి నేటి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కాంచన భర్త పొడియం ప్రసాద్ శనివారం ములకలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ. మదుప్రసాద్ ప్రకటన ద్వారా తెలిపారు. మధు ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం గత నెల 16న ఇంటి నుండి వెళ్ళి తిరిగి రాకపోవడంతో భర్త ప్రసాద్ కాంచన ఆసూకి కోసం వెతికి కాంచన ఆసూకి లభ్యం కాకపోవడంతో కాంచన కనిపించడం లేదని శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రసాద్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. మదుప్రసాద్ తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

మేకార్తి దినపత్రిక



అన్నపరెడ్డిపల్లి మండలం, ఎర్రగుంట గ్రామం హై స్కూల్ లో తొలిఅడుగు ఫౌండేషన్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఈ క్యాంప్ కీలక పాత్ర పోషిస్తుందని, ఇక్కడ ప్రాథమిక వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు, ఆరోగ్య నిర్వహణ కార్యక్రమాల ద్వారా గ్రామస్తులు సులభంగా సేవలు పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు

- కాప్రా సర్కిల్ మల్లాపూర్ రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రధాన రహదారిలో అదనపు అంతస్తులతో అక్రమ నిర్మాణం..






మేకార్తి దినపత్రిక
కాప్రా సర్కిల్ -1 మల్లాపూర్ లోని రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రధాన రహదారిలో అనుమతులకు విరుద్ధంగా సెల్లార్ తోపాటు కమర్షియల్ అదనపు అంతస్తుల బారీ భవన నిర్మాణం. అక్రమార్కులు ధర్జాగా అక్రమ నిర్మాణాలు చేస్తుంటే సంబంధిత అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారా...? అని స్థానికులకు అంతుచిక్కడం ప్రశ్న? జిహెచ్ఎంసి నుంచి ప్రభుత్వానికి వచ్చే ఆదాయం సమకూర్చే విభాగంలోని టౌన్ ప్లానింగ్ ప్రథమ పాత్ర పోషిస్తుంటే... అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఖజానాకు గండిపడుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారనేది అంతుచిక్కని ప్రశ్నలు? ఈ క్రమంలో చూస్తే అక్రమాలకు అడ్డగా మారిన కాప్రా సర్కిల్. ఇక వివరాల్లోకి వెళ్తే మల్లాపూర్ డివిజన్ లోని ప్రధాన రహదారిలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ పక్కన అక్రమంగా సెల్లార్ తోపాటు అదనపు అంతస్తుల కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గతంలో ఇదే అక్రమ నిర్మాణాల పై ఎన్నోసార్లు కథనాల రూపంలో వార్తాలు ప్రచురించిన సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవరించడం ఎంతవరకు సమంజసం? ఈ అక్రమ నిర్మాణం పై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికులకు కాకుండా యజమానులకే వంత పాడుతున్న ప్రభుత్వాలు

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్
- ఘనంగా కాప్రా సర్కిల్ సిఐటియు మహాసభలు..

మేకార్తి దినపత్రిక
మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి 44 కార్మిక చట్టాలను 4 కోడ్స్‌గా మార్చి కార్మిక వర్గానికి అన్యాయం చేస్తోందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం కాప్రా సర్కిల్ సిఐటియు మహాసభలను కమలనగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పి.గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు కార్మికుల ప్రయోజనాల కంటే యజమానుల ప్రయోజనాలను కాపాడడంలో ముందంజలో ఉన్నాయని అన్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు. పి.గణేష్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల చట్టాల అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం అందేలా చూడాలని డిమాండ్ చేశారు. జి. శ్రీనివాసులు సిఐటియు పోరాట చరిత్ర, విశిష్టతను వివరించారు. బి.వి.సత్యనారాయణ కాప్రా సర్కిల్‌లోని పరిశ్రమలపై దృష్టి సారించి, సిఐటియు ను బలోపేతం చేయాలి అన్నారు.

**సీఐటీయూ కాప్రా సర్కిల్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక..**

కాప్రా సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ గా పి.గణేష్
సభ్యులుగా కొండల్ రెడ్డి, మణికంఠ, నరసింహా, కృష్ణ, సుధాకర్, రమేష్, ఆదం, బీమా, రవీందర్ రెడ్డి, యాదగిరి, అశోక్, దుర్గయ్య, శాంత కుమారి,




ఎల్లమ్మ, రామకృష్ణ, రాజిరెడ్డి, ఖాజా, మహేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

**కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధ్యం..**

నూతనంగా ఎన్నికైన సిఐటియు కాప్రా సర్కిల్ కన్వీనర్ పి.గణేష్ మాట్లాడుతూ.. కార్మిక వర్గం ఐక్యతతో ముందుకు సాగితేనే కార్మిక హక్కులను సాధించగలమని అన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని పరిశ్రమల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సిఐటియు పోరాటం చేపడుతుందని తెలిపారు. కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం, కనీస వేతనాలు, కాంట్రాక్ట్ కార్మికుల దోపిడీ వంటి అంశాలపై సర్కిల్ స్థాయిలో ఉద్యమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి పరిశ్రమలో సిఐటియు యూనియన్ బలపడేలా చర్యలు తీసుకుంటామని, కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకు తాము అహర్నిశలు కృషి చేస్తామని గణేష్ అన్నారు.

# ఘనంగా దళితరత్న అవార్డు గ్రహీత మేకల నగేష్ జన్మదిన వేడుకలు

మేకార్తి దినపత్రిక
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ శ్రీ శ్రీ పోచమ్మ నాగదేవత ఆలయం చైర్మన్, దళిత రత్న అవార్డు గ్రహీత,దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్
మేకల నగేష్ 49 సంవత్సరాల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మేకల నగేష్ జన్మదిన సందర్భంగా నిజాంపేట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆలయం కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్,మేకల జీతయ్య, మేకల



రవి వారి సోదరుడు మేకల నగేష్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రావు ఆశయాలను ఆశల కొరకు పనిచేస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ కుల మతాలకు అతీతంగా పనిచేస్తూ అందరిలో ఉంటూ మేడ్చల్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ కమిటీ సభ్యులుగా ఉంటూ నిరంతరం అణగారిన వర్గాలకు అండగా ఉంటూ ప్రజాసేవకుడు మేకల నగేష్ అమ్మ వారి ఆశీస్సులతో నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. మేకల నగేష్ మాట్లాడుతూ నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల జగదీష్ యాదవ్,మేకల బాలకృష్ణ , శీను , ముత్యాలు, కోదుమగుండ్ల అమృతయ, నరేష్ శీను, బాల పీరు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

- సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా
- డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్





మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని గుమ్మడివల్లి, బచ్చువారిగూడెం ఎంపీటీసీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల జనరల్ బాడీ కోయ రంగాపురం గ్రామంలో కంగాల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ జనరల్ బాడీని ఉద్దేశించి మాట్లాడుతున్న సి పి ఐ యంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు తీసుకొని ఓటు వేయడం వల్ల మనము నష్టపోతున్నాము. మనము ఒక్క సారి ఆలోచించాలి కేవలం 500/- రూపాయలు లేదా 1,000/- రూపాయలు తీసుకొని మనము ఓటు వేస్తున్నాము. కానీ 500/- లేదా 1,000/- రూపాయలకుగాను వారు ఐదేళ్ల 1825 రోజుల పాటు మన పైన పాలన కొనసాగిస్తారు. అంటే రోజుకి మనము మన హక్కుని అర్థ రూపాయికే అమ్ముకుంటున్నామన్నారు. ఒక ఓటు విలువను మనము అర్థ రూపాయిగా అంచనా వేస్తే, మన భవిష్యత్తు, మన గ్రామం, మన కుటుంబం, జీవితం కూడా అంతే అవుతుంది ఓటు ఒక పవిత్రమైన హక్కు అది మన భవిష్యత్తును, మన పిల్లల భవిష్యత్తును నిర్మించే పత్రం దానిని అమ్మకండి అని వారు అన్నారు.అలాగే స్థానిక సంస్థలకు వచ్చే నిధులను దుర్వినియోగం, అవినీతి లేకుండా వినియోగించినప్పుడే పల్లెలు కళకళలాడతాయని అన్నారు. నిస్వార్థంగా పని చేసేవారినే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని కోరారు. పెత్తందారులకు అవకాశం ఇవ్వవద్దు అన్నారు. ప్రజలకు స్థానిక పాలనలో భాగస్వాములను చేయడం బూర్జువా పాలకులకు ఇష్టం ఉండదన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య, మండల కార్యదర్శ వాసం బుచ్చిరాజు, పూసం శారద, బంధం సత్తిరాజు, సోడెం కన్నారావు, గుమ్మడి వల్లి ఎంపీటీసీ, బచ్చు వారిగూడెం ఎంపీటీసీ, పరిధిలోని గ్రామ పార్టీ నాయకులు కంగాల శంకర్, సోడెం ముత్యాలు, మిరియాల నాగేశ్వరరావు, మొడియం రమేష్, కంగాల వీరమ్మ, జెట్టి లక్ష్మణుడు, చిచ్చోడి పార్వతి, మడివి అక్కమ్మ, కుంజా వెంకటేష్, జెట్టి భీమరాజు, కోర్సా సురేష్, ధర్ముల రాముడు, కుంజా చిన్నక్క, కంగాల బుల్లెమ్మ, బంధం రాంబాబు, బంధం శంకర్, కుర్సం నాగేష్, కొర్రి నవీన్, పిట్ట వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఫుల్ స్వింగ్‌లో అల్లు అర్జున్-అట్లీ మూవీ.. ఫొటోలు షేర్ చేసిన జపనీస్ కొరియోగ్రాఫర్

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. AA 22'గా ఇది ప్రచారంలో ఉంది. ఇప్పటికే ఈ సినిమా కోసం హాలీవుడ్ ప్రముఖులు వర్క్ చేస్తున్నారు. తాజాగా ఓ జపనీస్ కొరియోగ్రాఫర్ దీనిపై పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం దీని చిత్రీకరణ ఫుల్ స్వింగ్‌లో సాగుతోంది. జపనీస్ కొరియోగ్రాఫర్ హోక్ దీని బీటీఎస్ ఫొటోలను పంచుకున్నారు (AA22 Update). ఈ ప్రాజెక్ట్ ఊహించిన దానికంటే గొప్పగా ఉంటుందని తెలిపారు. దీంతో అభిమానుల్లో జోష్ పెరిగింది.అల్లు అర్జున్, అట్లీలతో (Atlee) దిగిన ఫొటోలను పంచుకున్న హోక్.. "భారతీయ సినిమాకు వర్క్ చేయాలని ఎప్పటినుంచో ఆసక్తిగా ఉన్నా. AA22 కోసం నెల రోజులు వర్క్ చేశా. టీమ్ అంతా దీనికోసం ఎంతో కష్టపడింది. భారీస్థాయిలో ఇది రానుంది. ఇంతకుమించి దీని గురించి ఇప్పుడే మాట్లాడలేను" అంటూ కొన్ని బీటీఎస్ ఫొటోలను పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ మరో హుక్ స్టెప్‌తో అదరగొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబుకానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతోపాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో ముగ్గురు కథానాయికలు సందడి చేయనున్నారు. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైన విషయం తెలిసిందే.

## ఇంత గుర్తింపు వచ్చిందంటే చిరంజీవే కారణం: ప్రభుదేవా



తనకు చిరంజీవి ఆదర్శమని కొరియోగ్రాఫర్ ప్రభుదేవా అన్నారు. జగపతిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో 'జయమ్ము నిశ్చయమ్మురా'. ఇప్పటికే పలువురు సినీతారలు ఈ కార్యక్రమంలో సందడి చేయగా తాజా ఎపిసోడ్‌కు ప్రభుదేవా అతిథిగా హాజరయ్యారు. తన బాల్యం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

"నాకు హిప్‌అప్, బ్రేక్ డ్యాన్స్.. ఇలా రకరకాల డ్యాన్స్‌లు తెలియవు. నాకు తెలిసింది నా డ్యాన్స్ మాత్రమే. నాకు వచ్చిన దాన్ని ప్రేక్షకులకు అందిస్తాను. మా వంశంలో చాలామంది డ్యాన్సర్లు ఉన్నారు. మా అబ్బాయి రిషికి రెండేళ్ల ముందువరకూ ఈ రంగంపై ఆసక్తి లేదు. రెండేళ్ల క్రితం సడన్‌గా 'నేను యాక్టర్ అవుతాను' అన్నాడు. ఆ మాటకు నేను ఆశ్చర్యపోయాను. ఇండస్ట్రీ చాలా గొప్పది. కానీ, ఇందులో నిలబడాలంటే చాలా కష్టం. అప్పటివరకూ చిన్న పిల్లాడిలా ఉన్న మా అబ్బాయి నేను యాక్టర్ అవుతాను అని చెప్పినప్పుడు నిజంగా షాకయ్యాను. చదువు పూర్తిచేయమని చెప్పా. ముందు అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్ చేస్తే ఇండస్ట్రీ వాతావరణం అలవాటు అవుతుందని షూటింగ్‌కు పంపాను."

నిజమైన ప్రేమ గురించి ఎవరూ చెప్పలేదు.. ఆ జ్ఞాపకాలు మోయడం మానేశా: సమంత

"నాకు ఇండస్ట్రీలో చిరంజీవి ఆదర్శం. ఆయన చాలా కష్టపడతారు. 'అత్తకు యముడు.. అమ్మాయికి మొగుడు' సినిమాలో మెరుపులా.. సాంగ్‌కు కొరియోగ్రఫీ అందించాను. అప్పుడు ఆయన డ్యాన్స్ మూమెంట్స్ చూసి ఆశ్చర్యపోయాను. ఆ తర్వాత ఆయన వీడియోలు చూసి వామ్మో అనుకున్నాను. నాకు ఈరోజు ఇంత గుర్తింపు వచ్చిందంటే చిరంజీవే కారణం. టాలెంట్ ఉంటే ఆయన కచ్చితంగా ప్రోత్సహిస్తారు. 'జగదేకవీరుడు అతిలోకసుందరి' సినిమాలో 'అబ్బనీ తీయనిదెబ్బ..' కొరియోగ్రఫీలో మా నాన్నతో పాటు నేనూ భాగమే. అప్పుడు నా వయసు 15 ఏళ్లు. ఏమీ తెలియదు. స్టెప్స్ నేర్పించడం.. నా పని నేను చేసుకోవడం అంతే" అని ప్రభుదేవా అప్పటి రోజులను గుర్తుచేసుకున్నారు.



## మరో చిత్రానికి పచ్చజెండా!

'తంగలాన్', 'వీర ధీర శూరన్' చిత్రాలతో ఇటీవల ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు విక్రమ్. ప్రస్తుతం ఆయన మడోన్ అశ్విన్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారు. అలాగే దర్శకుడు సి ప్రేమ్ కుమార్‌తోనూ ఓ చిత్రం చేయాల్సి ఉంది. ఈలోగానే ఇప్పుడాయన మరో కథకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. 'ఖైదీ', 'విక్రమ్' లాంటి విజయవంతమైన సినిమాలకు సహాయ దర్శకుడిగా పని చేసిన విష్ణు ఎడవన్‌తో ఓ చిత్రం చేసేందుకు అంగీకరించినట్లు సమాచారం. దీన్ని వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మించనున్నట్లు తెలిసింది. ఇదొక వైవిధ్యభరితమైన కథతో రూపొందనున్న చిత్రమని.. విక్రమ్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని సమాచారం. దీనికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరించే అవకాశముంది.

## టూరిస్ట్‌ఫ్యామిలీ తర్వాత ఆర్మీ అధికారిగా

ఈ ఏడాది 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నారు నటుడు శశికుమార్. తాజాగా ఆయన తదుపరి చిత్రాన్ని ఎక్స్ వేదికగా ప్రకటించారు చిత్రనిర్మాతలు. ఈ సినిమాని ధరణి రసేంద్రన్ తెరకెక్కిస్తున్నారు. ఆదివారం శశి పుట్టిన రోజు సందర్భంగా చిత్రబృందం ఈ సినిమా నుంచి ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో శశికుమార్ యుద్ధ భూమిలో వీరోచిత పోరాటం చేస్తున్న ఆర్మీ అధికారి అవతారంలో ఆకట్టుకుంటున్నారు. ఈ చిత్రంలో భవానీ శ్రీ, సెయాన్, సముద్రఖని, కిశోర్ తదితరులు కీలకపాత్రలలో నటించనున్నారు. "టూరిస్ట్ ఫ్యామిలీ' విజయం తర్వాత ఆయన వెంటనే ఈ సినిమాను అంగీకరించడం మాకు ఆశ్చర్యం కలిగించింది. అలానే సంతోషంగానూ ఉంది. బ్రిటిష్ కాలం నేపథ్యంలో సాగే ఈ కథలో ఆయన ఇండియన్ నేషనల్ ఆర్మీ అధికారిగా నటిస్తున్నారు. మరెవరిని ఊహించలేనంతగా శశికుమార్ ఈ పాత్రలో శక్తిమంతంగా కనిపించనున్నారు"అని దర్శకుడు తెలిపారు.

## ప్రయాణానికి 'పెద్ది'నిమిదేళ్లు



కథానాయకుడిగా రామ్‌చరణ్ ప్రయాణానికి పద్దెనిమిదేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా 'పెద్ది' బృందం ప్రత్యేకంగా ఓ పోస్టర్‌ని విడుదల చేసింది. రామ్‌చరణ్ కథానాయకుడిగా... బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చిత్రీకరణ చేసుకొంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పెద్ది' నుంచి ఆశ్చర్యపోయే చాలా విషయాలు షురూ కానున్నాయని చెబుతూ రామ్‌చరణ్ సినీ ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపింది చిత్రబృందం. "మా 'పెద్ది' 18 ఏళ్లు సినీ కెరీర్‌ని పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషాన్నిస్తోంది. వెండితెరపై ఘనమైన వారసత్వాన్ని కొనసాగిస్తూనే, బయట వినయ విధేయలతో మెలుగుతూ తనకంటూ ఓ ప్రత్యేకమైన పంథాను ఏర్పరుచుకున్నారు. 'పెద్ది' ప్రయాణంలో మాకెన్నో ఉత్సాహభరితమైన సందర్భాల్ని ఇచ్చారు" అంటూ చిత్రబృందం సామాజిక మాధ్యమాల్లో పేర్కొంది.తనయుడు సినీ ప్రయాణంపై తండ్రి చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేస్తూ, శు భాకాంక్షలు చెప్పారు. "18 ఏళ్ల కింద 'చిరుత'తో మొదలైన నీ సినీ ప్రయాణం, కోట్లాది అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచినందుకు ఎంతగానో సంతోషిస్తున్నా. నిన్ను తెరపై హీరోగా చూసిన ఆ క్షణం... నాన్నగా నేను ఎప్పటికీ మరిచిపోలేను. నీ క్రమశిక్షణ, కృషి, పట్టుదల, వినయం, అంకితభావం నిన్ను మరింత ప్రత్యేకంగా నిలబెట్టాయి. తండ్రిగా నేను నిన్ను చూసి ఎప్పుడూ గర్వపడుతుంటా. తెలుగు ప్రేక్షకుల అభిమానంతో దేవుని దీవెనలతో మరెన్నో శిఖరాలు నువ్వు అధిరోహించాలని కోరుకుంటున్నా. విజయోస్తు..." అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు. రామ్‌చరణ్ పరిచయ చిత్రం 'చిరుత' 2007 సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకొచ్చింది. తొలి చిత్రంతోనే డ్యాన్సుల్లోనూ, ఫైట్స్‌లోనూ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. రెండో చిత్రం 'మగధీర'తో తిరుగులేని కథానాయకుడిగా అవతరించారు. 'నాయక్', 'ఎవడు', 'ధృవ', 'రంగస్థలం', 'ఆర్ఆర్ఆర్' తదితర సినిమాలతో తనదైన ముద్ర వేశారు.

## నిజమైన ప్రేమ గురించి ఎవరూ చెప్పలేదు.. ఆ జ్ఞాపకాలు మోయడం మానేశా - సమంత



అగ్ర కథానాయిక సమంత తాజా ఇన్‌స్టా పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఆమె తాజాగా ప్రేమ గురించి ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఇరవై ఏళ్ల వయసులో తనకు నిజమైన ప్రేమ గురించి ఎవరూ చెప్పలేదని తెలిపారు.

ముప్పై ఏళ్లలో మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుందన్నారు. 20-30 ఏళ్ల మధ్య ఆలోచనల గురించి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు."నేను, నా మేకప్ ఆర్టిస్ట్ తాజాగా ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం. ఆ చర్చ నన్ను ఆలోచింపజేసింది. ముప్పై ఏళ్ల తర్వాత మీరు ప్రపంచాన్ని చూసే తీరు మారుతుంది. ప్రతిదీ తగ్గుముఖం పడుతుంది. మీ అందం, మీ మెరుపు అన్నిట్లో మార్పు వస్తుంది. అందుకే జీవితాన్ని ఆస్వాదించాలంటే ఇరవైలలోనే ఏదైనా చేయాలి. లేదంటే మీకు ప్రతి దానికి సమయం మించిపోయినట్లు అనిపిస్తుంటుంది""నేను ఇరవైలలో ఉన్నప్పుడు విశ్రాంతి లేకుండా గందరగోళంగా గడిపాను. గుర్తింపు కోసం ఆరాటపడ్డాను. ఆ సమయంలో నన్ను నేను ఎంత కోల్పోయానో ఎవరికీ తెలియదు. పైకి ఏదీ కనిపించకుండా ఉండేందుకు ఎంతో కష్టపడ్డాను. ఆ సమయంలో, ప్రేమ గురించి అప్పుడు నాకెవరూ చెప్పలేదు. నిజమైన ప్రేమ మనలోనే ఉంటుందని అది బయట నుంచి రాదనే విషయాన్ని ఎవరూ చెప్పలేదు. మనల్ని మనం ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని తర్వాత అర్థం చేసుకున్నా.""ఇప్పుడు నేను ముప్పైల్లో ఉన్నాను. నా ఆలోచనా విధానాన్ని మార్చుకున్నాను. నేను గతంలో చేసిన తప్పుల తాలూకు జ్ఞాపకాలను మోయడం మానేశాను. అన్నిటి వెంట పరుగులు పెట్టడం ఆపేశాను. పబ్లిక్‌లో ఒకలా.. ఒంటరిగా ఉన్నప్పుడు మరోలా.. రెండు రకాలుగా ఉండడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. పరుగులు తీయడం ఆపేసి జీవితాన్ని ఆస్వాదించాలని ఆశిస్తున్నా. ఎందుకంటే మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే స్వేచ్ఛగా జీవించగలరు" అంటూ సమంత తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## దసరాకి శ్రీకారం



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం 'రౌడీ జనార్దన'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ సినిమా దసరా సందర్భంగా అక్టోబరు 2న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుందని సమాచారం. ఈ ఏడాది చివరిలో రెగ్యులర్ చిత్రీకరణ మొదలయ్యే అవకాశముంది. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం ముస్తాబు కానుంది. దీంట్లో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ కనిపించనుండగా.. ప్రతినాయక పాత్ర కోసం రాజశేఖర్‌ను ఖరారు చేసినట్లు తెలిసింది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ఇక ప్రస్తుతం విజయ్ - రాహుల్ సంకృత్యాన్ కలయికలో రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రీకరణ దశలో ఉంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com